క్లుప్తంగా

ఫైలేరియా నిర్మూలనలో భాగస్వాములు కావాలి

గార్ల: ఫైలేరియా వ్యాధి (బోదకాలు) నిర్మూలనలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు భాగస్వాములు కావాలని జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ సూచించారు. బుధవారం గార్ల మండల పరిషత్ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న అన్ని గ్రామ పంచాయతీలు, 11న ప్రభుత్వ పాఠశాలలు, 12న ఇంటింటికీ వైద్య సిబ్బంది తిరిగి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్లు రాజ్‌కుమార్ జాదవ్, శివకుమార్, ఎంపీడీఓ మంగమ్మ, ఎంఈఓ వీరభద్రం, డీటీ సంజీవ, హెచ్‌ఎస్ ఇస్మాయిల్‌బేగ్, సీహెచ్‌ఓ సక్కుబాయి పాల్గొన్నారు.

యోగా పోటీలకు ఎంపిక

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 4, 5వ తేదీల్లో మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో సోషల్ వెల్ఫేర్ ఫార్మసీ కళాశాల విద్యార్థినీలు మసి త్రిష, అసం మనీష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ హేమలత, ఫిజికల్ డైరెక్టర్ సునీత బుధవారం తెలిపారు. యోగా డైరెక్టర్ పుష్పలీల, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పర్యటన

నెల్లికుదురు: మండలంలోని బోటిమీదితండా గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం జాతీయ స్థాయి మానిటరింగ్ బృందం పర్యటించారు. ఫీల్డ్ విజిట్ చేసి ఈజీఎస్, ఐకేపీ, ఐసీడీఎస్, వైద్య సేవలు, నిర్వహణపై అధికారులు దామోదర్, అశ్విన్ గోపాల్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సింగారపు కుమార్, ఎంపీఓ పద్మ, ఎంఈఓ రామ్‌దాస్, ఏపీఎం పాల్గొన్నారు.

రూ.లక్ష ఆర్థికసాయం



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో బుధవారం డాక్టర్ కల్వకుర్తి చంద్రశేఖర్ తన పుట్టిన రోజు సందర్భంగా ఐదుగురు పేద విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు బి.వీరన్న, కొండపల్లి కేశవరావు, రావుల రవిచందర్‌రెడ్డి, జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

దోపిడీని వ్యతిరేకిద్దాం..

నెహ్రూసెంటర్: దేశంలో బహుళజాతి కంపెనీలు చేస్తున్న దోపిడీని, భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాలను వ్యతిరేకించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఎస్‌కేఎం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈనెల 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు రైతులను సమీకరించి గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించాలన్నారు.

ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు



తొర్రూరు రూరల్: మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కొనసాగుతున్న అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభం, విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాజేందర్ రెడ్డి దంపతులు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తొర్రూరు మార్కెట్ చైర్మెన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

డోర్నకల్/గూడూరు/గార్ల/కొత్తగూడ: అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, బిడ్డకు పాలు పట్టే అంశాలపై వివరించారు. పుట్టిన బిడ్డను వెంటనే వైద్యుడికి చూపించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అట్రాసిటి కేసు విచారణ

కొత్తగూడ: ఆదివాసీ రైతు పంటను ధ్వంసం చేసిన సంఘటనలో అట్రాసిటి కేసు నమోదు చేశారు. బుధవారం మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు సంఘటన స్థలానికి చేరకుని క్షేత్ర స్థాయి విచారణ చేపట్టారు. ధ్వంసం చేసిన మొక్కజొన్న చేను పరిశీలించారు. బాధిత రైతుకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సై రమేశ్ ఉన్నారు.

చదువులకు ఎదురుచూపులు

- బెస్ట్ అవైలబుల్ స్కీంకు 97 మంది ఎంపిక
- ఇంకా అడ్మిషన్లు పొందని విద్యార్థులు
- నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- ఆందోళనలో తల్లిదండ్రులు



బెస్ట్ అవైలబుల్ స్కీంకు ఎంపికైన పాఠశాల

మహబూబాబాద్ అర్బన్: పేద ఎస్సీ విద్యార్థులకు ప్రైవేట్ విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ప్రభుత్వం తీసుకువచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో ఈ పథకం నీరుగారుతోంది. డే స్కాలర్‌కు రూ.28వేలు, రెసిడెన్షియల్ విద్యార్థులకు రూ.42వేల చొప్పున ప్రభుత్వం ఫీజులను చెల్లిస్తుంది. జిల్లా వ్యాప్తంగా 5ప్రైవేట్ స్కూళ్లలో సుమారు 287 మంది విద్యార్థులు బీఏఎస్ కింద చదువుతున్నారు. 2025–26 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా ప్రవేశాలు ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం జిల్లాలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు దరఖాస్తులు ఆహ్వానించారు. లక్కీ డ్రాలో జిల్లా నుంచి ఐదవ తరగతిలో 50 మంది విద్యార్థులను, ఒకటో తరగతిలో 47 మంది మొత్త 97 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు ఇప్పటి వరకు ఫోన్ కాల్స్ రాలేదని, ఇప్పటికే ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎంపిక చేసిన 97 మంది విద్యార్థులకు సంబంధించిన పాఠశాలల ఫీజులను రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి ఎస్సీ సంక్షేమ శాఖకు అందించాల్సి ఉంటుంది. కానీ నిధులను అందించకపోవడంతో విద్యార్థులకు సీట్లు ఇవ్వలేమని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం చెబుతున్నాయి. దీనిపై జిల్లా అధికారిని వివరణ కోరగా.. ఈవారంలో విద్యార్థుల అడ్మిషన్లు పూర్తి అవుతాయని తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు.

బీఏఎస్ కింద సీటు వచ్చింది



మా కుమారుడు ఒకటో తరగతిలో బీఏఎస్ కింద సీటు వచ్చింది. నెల రోజులు గడుస్తున్నా ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్ ఇవ్వలేదు. సీటు వచ్చిన సంతోషం కూడా లేకుండా పోతుంది. అధికారులు స్పందించి బీఏఎస్ కింద ఎంపికైన పిల్లలకు పాఠశాలలో అడ్మిషన్లు కల్పించి తరగతులకు అనుమతించాలి.

– ఎన్.సుధాకర్, మొదులగూడెం

పాపన్న స్ఫూర్తితో ఉద్యమించాలి



మాట్లాడుతున్న మోహన్

దంతాలపల్లి: గీత కార్మికులు సర్వాయి సర్దారు పాపన్న స్ఫూర్తితో ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని సంఘం సలహాదారు గునుగంటి మోహన్ అన్నారు. సంఘం మండల అధ్యక్షుడు కారుపోతుల అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఆమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 14న జిల్లా కేంద్రంలో పాపన్న విగ్రహావిష్కరణకు, 18న పాపన్న జయంతి ఉత్సవాలకు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొత్త కొమురవెల్లి, అంతయ్య, తండ రాములు, సంపెట రాము, గుండ్ల మాకన్న, గుర్రం యాకన్న పాల్గొన్నారు.

రుచికరమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంఈఓ

సాక్షి ఎఫెక్ట్..

కురవి: విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని సీరోలు ఎంఈఓ ఇస్లావత్ లచ్చిరాంనాయక్ సూచించారు. బుధవారం సీరోలు మండలం చింతపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండుతున్న సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాక్షిలో బుధవారం "మధ్యాహ్న భోజనం తినని విద్యార్థులు" అనే శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి విధితమే. ఈ మేరకు సీరోలు ఎంఈఓ ఇస్లావత్ లచ్చిరాం నాయక్, చింతపల్లి హైస్కూల్ హెచ్‌ఎం బానోత్ శంకర్‌నాయక్‌లు బుధవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తనిఖీ చేశారు. మాడిపోయిన పాత గిన్నెలో భోజనం తయారు చేయవద్దని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుంటే ఏజెన్సీని రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులకు మంచి భోజనం వండి పెట్టకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముస్లిం రిజర్వేషన్ల కోసమే ధర్నా



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ అర్బన్: ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నా చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభూ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో బీసీలకు ఎన్ని మంత్రి పదవులు ఇచ్చారో తెలంగాణ ప్రజలు చూస్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్ అని బీజేపీ పార్టీని బదనాం చేసే ప్రయత్నంలో భాగమే ఢిల్లీలో ధర్నా కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ చీకటి మహేష్‌గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ సతీష్, గడ్డం అశోక్, కలసాని ప్రభాకర్‌రెడ్డి, శ్యాం, రవి పాల్గొన్నారు.

జీవనోపాధి కోల్పోకుండా చర్య తీసుకోవాలి



వీధి వ్యాపారుల ప్రాంతాలను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలో వీధి వ్యాపారుల జీవనోపాధి కోల్పోకుండా అధికారులు చర్య తీసుకోవాలని సీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. మున్సిపల్ కమిషనర్, భూ యజమానులతో కలిసి వీధి వ్యాపారుల ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. 25ఏళ్లుగా రోడ్డుకు ఇరువైపులా వీధి వ్యాపారులు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, మున్సిపాలిటీ అధికారులు నోటీసులు అందజేశారని, దీంతో చిరువ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ముత్యం వెంకన్న, నాయిని రంజిత్, ఆవుల వెంకన్న, మహబూబ్‌పాష, రాంచందర్‌రెడ్డి, వీరన్న, సురేష్, పెరుగు కుమార్, నవీన్ పాల్గొన్నారు.

ఊరూరా ముత్యాలమ్మ బోనాలు



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లో బోనాలతో వెళ్తున్న మహిళలు



పెద్దవంగర: బొమ్మకల్లులో..



నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో..



గార్లలో..

జిల్లా వ్యాప్తంగా బుధవారం ముత్యాలమ్మకు మహిళలు బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రతీ ఇంటి నుంచి బోనం ఎత్తుకుని మహిళలు గ్రామ శివారులోని ముత్యాలమ్మ ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారిని నైవేద్యాన్ని సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

బైక్‌ను తప్పించబోయి రెండు కార్లు ఢీ.. నలుగురికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని నలుగురికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామ జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వి.దీపిక తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ ఉద్యోగి దర్శి మనోజ్ కుమార్, మరో ముగ్గురు కుటుంబ సభ్యులు పాల్వంచ నుంచి కారులో కరీంనగర్ వెళ్తున్నారు. వరంగల్ నుంచి వైద్యులు హితీష్, అశోక్ రెడ్డి, రాంమోహన్ మానుకోట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విధులకు హాజరుకావడానికి కారులో వస్తున్నారు. జమాండ్లపల్లి చెక్ పోస్ట్ వద్ద మనోజ్ కుమార్ కారును ఓవర్ టేక్ చేస్తూ ఓ ద్విచక్రవాహనదారుడు రెడ్యాల వైపునకు వెళ్తున్నాడు. ఆ ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే క్రమంలో మనోజ్ కుమార్ కారు ఎదురుగా వైద్యులు వస్తున్న కారును ఢీకొట్టింది. ఈప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు వైద్యులకు తీవ్రగాయాలుకాగా కేటీపీఎస్ ఉద్యోగి దర్శి మనోజ్ కుమార్‌కు స్వల్పగాయాలయాయి. వెంటనే వారందరిని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాక వైద్యుడు రామ్మోహన్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించారు.

సంక్షిప్త సమాచారం

నులిపురుగు నివారణకు కృషి చేయాలి

మరిపెడ రూరల్: నులిపురుగు నివారణకు ప్రతీ ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యుడు గుగులోతు రవి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 11న నిర్వహించే జాతీయ నులిపురుగు దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డిల అధ్యక్షతన అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ సోమ్లనాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రం నిధులతో గ్రామాల అభివృద్ధి

దోర్నకల్: గ్రామాల అభివృద్ధికి కేంద్రం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని బీజేపీ జిల్లా నాయకుడు గుగులోత్ శంకర్‌నాయక్ తెలిపారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో బుధవారం బీజేపీ బూత్ కమిటీ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు దేవానాయక్, రాయల రాంబాబు, అశోక్, కృష్ణారావు పాల్గొన్నారు.

బోనాల ఏర్పాట్ల పరిశీలన



కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి కేసముద్రంస్టేషన్‌లో ఈనెల 10న ముత్యాలమ్మ బోనాల వేడుకల సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ముత్యాలమ్మ ఆలయాన్ని బుధవారం సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జాటోత్ హరీష్‌నాయక్, ముత్యాల శివకుమార్, బాలునాయక్, సుమన్ పాల్గొన్నారు.

బిల్లుకు ఆమోదం తెలపాలి

మహబూబాబాద్ రూరల్: బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన మహాధర్నాలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు బుధవారం పాల్గొన్నారు.

యూరియాను అధిక ధరకు విక్రయించొద్దు

బయ్యారం: యూరియాను అధికధరకు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బయ్యారం, గంధంపల్లి–కొత్తపేటలోని పలు ఎరువులషాపులను బుధవారం గా తనిఖీ చేశారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదును బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు బి.గీత, జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్లమూడి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు హెచ్.శంకర్, మండల శాఖ అధ్యక్షుడు భూక్య రామోజీనాయక్, ప్రధాన కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

ఎర్త్ వైర్‌కు విద్యుత్ సరఫరా

మరిపెడ రూరల్: మరిపెడ మండలం అమృనాయక్‌తండా ప్రధాన రహదారిలో విద్యుత్ సరఫరా అవుతున్న ఎర్త్ తీగకు విద్యుత్ తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విద్యుత్ సరఫరా అవుతున్న ఎర్త్ వైర్ వద్ద తండా వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ ధారావత్ పద్మరూప్‌లాల్, వెంకన్న, దారావత్ రాజేష్, బుజ్జి, రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలికకు తీవ్రగాయాలు

కురవి: మండలంలోని బంచారయితండా ప్రాథమిక పాఠశాలకు వెళ్తున్న బాలికను ద్విచక్ర వాహనం ఢీకొట్టగా తీవ్రగాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. తండాకు చెందిన మూడు పావని ఐదో తరగతి చదువుతుంది. బాలిక తండా నుంచి పాఠశాలకు వెళ్తున్న క్రమంలో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. దీంతో బాలిక ఎడమకాలు విరిగింది. అక్కడే ఉన్న పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ బాలికను మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించాడు.

సమస్యలు పరిష్కరించాలి

కురవి: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సీతారాములు అన్నారు. బుధవారం మండలంలోని రాజోలు, మొగిలిచర్ల, కురవి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు నిర్వహించారు. సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లో జరుగు మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు టి.వెంకటేష్, దేవేందర్ పాల్గొన్నారు.

ఇద్దరి అరెస్ట్

డోర్నకల్: స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో గంజాయి తాగుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు డోర్నకల్ ఎస్సై గడ్డం ఉమ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక అంబేడ్కర్‌గనర్‌లో ఎస్సై ఖాదర్‌పాషాతలోపాటు తమ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అంబేడ్కర్‌నగర్‌కు చెందిన భూక్యా శ్రీకాంత్, గార్లలోని నెహ్రూసెంటర్‌కు చెందిన మహ్మద్ జబ్బార్ గంజాయి తాగుతుండగా పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై ఉమ తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

నర్సింహులపేట: మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన భద్రమ్మ(70) మతిస్థిమితం లేకుండా తిరుగుతోంది. బుధవారం సాయంత్రం 4గంటల నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాలోతు సురేష్ తెలిపారు.

సైబర్ మోసాలపై అవగాహన

కేసముద్రం/కురవి: మండలంలోని మోడల్ స్కూల్‌లో సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ సర్వయ్య మాట్లాడుతూ.. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు మురళీధర్‌రాజు, నరేష్, ఎస్సై గంద్రాతి సతీష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్ట్

దోర్నకల్: తమ న్యాయమైన కోరికల సాధన కోసం హైదరాబాద్ విద్యా కమిషన్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్న క్రమంలో పోలీసులు మధ్యాహ్న భోజన కార్మికులను ముందస్తుగా అదుపులోకి తీసుకుని మధ్యాహ్నం వదిలిపెట్టారు. మారబోయిన లక్ష్మి, రెడ్డబోయిన దివ్య, చెక్కల స్వరూప, సకినాల ఉపేంద్ర, దేవిక, ధనలక్ష్మి, మల్లమ్మ ఉన్నారు.

రూ.6వేల పింఛన్ ఇవ్వాలి

కురవి: దివ్యాంగులకు నెలకు రూ.6వేలు, వితంతువు, వృద్ధులకు రూ.4వేల పింఛన్ డబ్బులు పెంచాలని ఈనెల 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో దివ్యాంగుల చేయూత పెన్షన్‌దారుల మహాగర్జన సభను విజయంతం చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు బుధవారం తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాషా, వెంకన్న, కిరణ్‌కుమార్ భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలు

డోర్నకల్: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. డోర్నకల్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఓటమి పాలైన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తన ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌తో పాటు రెడ్యానాయక్ చరిత్ర ముగిసిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు శేఖర్, మాదా శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, వెంకన్న, ఫరీద్, తాళ్లూరి హనుమంతరావు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ ఆకస్మిక తనిఖీ

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌ను సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ (వరంగల్ డివిజన్) రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రానికి చెందిన పలువురు తపాలా శాఖ ఖాతాదారులు నెలకు రూ.100నుంచి రూ.200వరకు తమ ఖాతాలో పొదుపు చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్(బీపీఎం) వెంకట మహేంద్ర తన చేతివాటం ప్రదర్శించాడు. పొదుపు ఖాతాలో జమ చేసేవారి అమౌంట్‌ను పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో జమ చేయకుండా డబ్బులను సొంత పనులకు వాడుకున్నాడు. ఈ విషయంపై ఎస్పీఓఎస్ రవికుమార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లో రూ. 14వేలు తేడా వచ్చిందని తెలిపారు. ఖాతాదారుల సొమ్మును స్వాహా చేసిన బీపీఎంను సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

30 పందుల అపహరణ

కేసముద్రం: దొడ్లో ఉన్న 30 పందులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మున్సిపాలిటీకి చెందిన శివరాత్రి సతీష్ అనే వ్యక్తి తాను సాకుతున్న 30 పందులను రోజు మాదిరిగానే తన దొడ్డిలోకి తోలాడు. బుధవారం తెల్లవారుజామున పందుల దొడ్డి వద్దకు వెళ్లగా అందులో ఉన్న 30 పందులు కనిపించలేదు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్సై మురళీధర్‌రాజును వివరణ కోరగా పందుల చోరీ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌సార్



మహబూబాబాద్ రూరల్: జిల్లా పోలీసు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పోలీసులు



తొర్రూరు: జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు



కురవి: జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మహబూబాబాద్ అర్బన్: కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



నర్సింహులపేట: పెద్దనాగారం హైస్కూల్‌లో..



పెద్దవంగర: బొమ్మకల్లు ఉన్నత పాఠశాలలో..

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో జయశంకర్ సార్ పాత్ర అనిర్వచనీయమైందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



పెద్దవంగర: విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ

పెద్దవంగర: జిల్లాస్థాయిలో అద్భుత ప్రతిభను కనబర్చిన పాఠశాల విద్యార్థులు రాష్ట్రసాయిలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ కంచర్ల ప్రభాకర్ బుధవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు దేశబోయిన తేజశ్రీ, కన్నె భరత్ కుమార్, కన్నె నందినిలను ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ అభినందించారు.

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలో టీడబ్ల్యూఆర్‌జేసీ(జీ)కి చెందిన విద్యార్థినీలు హన్సిక, నిత్యశ్రీ, కిరణ్మయి, స్వాతి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ హర్షిత తెలిపారు.

ఆర్థికసాయం

కురవి: మండలంలోని హరిదాసు తండా గ్రామ పరిధిలోని బాలుతండాలో దేవియా అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. బుధవారం విజయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామారావు బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.